www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 28 సెప్టెంబర్ 2025
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

ఎయిర్ ఫిట్‌నెస్ పరికరాలు ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి - అమలాపురం

పట్టణంలో మునిసిపల్ పబ్లిక్ పార్కుల్లో ప్రజారోగ్యం దృష్ట్యా ఓపెన్ ఎయిర్ ఫిట్‌నెస్ పరికరాలను ఏర్పాటు చేయాలని కమిషనర్ వి.నిర్మల్ కుమార్‌కు జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఇఆర్.సుబ్రహ్మణ్యం, అమలాపురం శాఖ ట్రెజరర్ జి.త్రినాథ్ వినతిపత్రాన్ని అందజేశారు. శనివారం మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను వారు కలుసుకుని పార్కుల్లో బయట ఉండే ఈ పరికరాలు అన్ని వయసుల వారికి ఉపయోగ పడతాయని వివరించారు. ముఖ్యంగా ఆరం వీల్, లెగ్ స్పిన్నర్, హిప్ ట్విస్టర్, లెగ్ పుష్ మెషిన్ వంటివి ఆయా అవయవాలకు తేలికయిన వ్యాయామానికి వీలుగా ఉంటాయని, అధికంగా పెద్దగా భారం కాని ఈ పరికరాలను ఏర్పాటు పరిశీలించాలని జెవివి కోరింది. జెవివి విజ్ఞాపనను తప్పనిసరిగా పరిశీలిస్తామని కమిషనర్ చెప్పారని డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలియజేసారు.

యథేచ్ఛగా అనధికార లే ఔట్లు

- పట్టణ, మండల కేంద్రాల్లో గ్రామాలే టార్గెట్
- అనుమతులు లేకుండా వెంచర్లు
- రుడా పరిధిలో అనుమతుల్లేనివి 1,009

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రభుత్వం ఖజానాకు గండి కొడుతూ జిల్లాలో అనధికార లే ఔట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. గత, ప్రస్తుత పాలకుల అండదండలతో కొందరు రియల్టర్లు రుడా నిబంధనలు తుంగలో తొక్కి అడ్డగోలుగా లే ఔట్లు వేసి ప్లాట్లు విక్రయిస్తున్నారు. అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో పట్టణ మండల కేంద్రాల సమీప గ్రామాలు లక్ష్యంగా అనధికార వెంచర్లు యథేచ్ఛగా వెలుస్తున్నాయి. అత్యధిక లే ఔట్లు గత ప్రభుత్వ హయాంలో నిబంధనలు పాటించకుండా ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసారంగా వేసినట్లు అధికారులు చెబుతున్నారు. రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) పరిధిలో సుమారు 600 ఎకరాల్లో అక్రమ లే ఔట్లు వేసినట్లు గుర్తించారు. తాజాగా ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌కు గడువు పొడిగించడంతో వీటిని పరిష్కరించేందుకు అవకాశం ఏర్పడింది. ప్రస్తుత ఎన్నింటికి మోక్షం కలుగుతుందో చూడాలి.

విద్య, ఉద్యోగం, వ్యాపారం నిమిత్తం పట్టణాల వైపు చూస్తున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. పల్లెల నుంచి వలస వచ్చిన కుటుంబాలు స్థానికంగా స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. తమకు అందుబాటు ధరలో స్థలం కొనుగోలు చేసి ఇంటిని నిర్మించుకోవాలని చూస్తున్నారు. పట్టణాలతో పోల్చితే సమీప గ్రామాల్లో భూముల ధరలు తక్కువగా ఉండటంతో ఆయా ప్రాంతాల్లో భూముల కొనుగోలుకు ప్రాధాన్యమిస్తున్నారు. డిమాండ్ బాగుండటంతో పట్టణ మండల కేంద్రాలకు సమీప గ్రామాల్లోని పంట పొలాలను రియల్టర్లు లే ఔట్లుగా మార్చేస్తున్నారు. గత ప్రభుత్వంలో రుడా పరిధిలో ఏకంగా 3,620 అనధికార లే ఔట్లు ఏర్పాటు చేశారు. తాజాగా డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ ఆదేశాల మేరకు ఇప్పటి వరకూ 2611 లే ఔట్లను క్రమబద్ధీకరించారు. కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లో రుడా పరిధిలో 1,009 అనుమతుల్లేని లే ఔట్లు ఉన్నాయి. వీటికి సంబంధించిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

ఖజానాకు గండి

అనధికార లే ఔట్ల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులు, ఛార్జీలు చెల్లించకుండా తప్పించుకొంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ఆయా మండలాల్లో పరిష్కరించాల్సిన దరఖాస్తుల వివరాలు పరిశీలిస్తే తూర్పు గోదావరి జిల్లాలో అనపర్తి మండలం 441, చాగల్లు 1, కడియం 2, కోరుకొండ 52, పెరవలి 2, రాజమహేంద్రవరం గ్రామీణం 375, రాజానగరం 264, రంగంపేట 25, ఉండ్రాజవరం 2, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అలమూరు 30, ఆత్రేయపురం 9, కపిలేశ్వరపురం 2, మండపేట 1, రావులపాలెం 1 చొప్పున దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. నిబంధనల మేరకు లే అవుట్ విస్తీర్ణంలో 10 శాతం కామన్ సైట్‌ను పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలి. 40 అడుగుల రోడ్లు వేసి డ్రెయిన్లు, విద్యుత్, తాగునటి వసతి కల్పించడంతో పాటు నిర్ణీత ఫీజు చెల్లించి ప్రభుత్వం నుంచి అప్రూవల్ పొందాల్సి ఉంటుంది. కామన్ సైట్ రూపంలో కొంత భూమిని కోల్పోవాల్సి వస్తుందన్న ఉద్దేశంతో చాలా మంది రియల్టర్లు ఎలాంటి అనుమతులూ లేకుండా వసతులు కల్పన చేయకుండా కేవలం 20 అడుగల వెడల్పున రోడ్లతో ప్లాట్లు విడదీసి విక్రయాలు చేస్తున్నారు. ఇటువంటి లే ఔట్లలో భవిష్యత్తులో ఇంటి నిర్మాణ పనులకు కొనుగోలుదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో అనుమతుల్లేకుండా వేసిన లే ఔట్

పట్టాలు ఇప్పించాలని మత్స్యకారుల ధర్నా

ప్రజాశక్తి - అమలాపురం

అల్లవరం మండలం కొమరగిరిపట్నం శివారు నక్కా రామేశ్వరంలో శనివారం మత్స్యకారులు, మహిళలు డి.పట్టా భూముల్లో తవ్విన ఆక్వా చెరువుల వద్ద ఆందోళనకు దిగారు. మా పొట్ట కొట్టవద్దు మా పట్టాలను మాకు ఇప్పించాలంటూ నిరసన తెలిపారు. 1994లో అప్పటి ఆర్‌డిఒ ఉషారాణి నేతృత్వంలో ప్రభుత్వం 1662 సర్వే నెంబర్‌లో తమ గ్రామంలోని 58 మందికి డి.పట్టా ఏక్‌సాల్ లీజ్ కింద భూములు ఇచ్చారని అన్నారు. ఆనాటి నుంచి పెద్దలు తమ వద్ద పట్టాలను లాక్కుని అనధికారికంగా ఆక్వాచెరువులు తవ్వించి కనీసం లీజు ఇవ్వకుండా తమకు అన్యాయం చేస్తున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పట్టాలను బలవంతంగా లాక్కుని పేర్లుకూడా మార్చేశారని అనుమానాలన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంలోనే కొందరు పెద్దలు ఆక్వా చెరువుల లీజు సొమ్మును స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై పలుసార్లు పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై కలెక్టర్ జోక్యం చేసుకుని కొందరి కబంద హస్తాల్లో ఉన్న తమ భూములను, పట్టాలను తమకు ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో మత్స్యకార నాయకుడు చెక్కా ఆంజనేయులు, పంతాడి సత్య నారాయణ, అంగాడి విష్ణు, మల్లాడి నరేష్, అంగాడి గోవిందు, కొపనాతి కాళికేశ్వరి, కర్రి ధనలక్ష్మి, అంగాడి అన్నపూర్ణ, వైదాడి ధనలక్ష్మి, అంగాడి మంగాయమ్మతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న మత్స్యకార నాయకులు, మహిళలు

దసరాను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా ప్రజలకు దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్‌పి రాహుల్ మీనా అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ దసరాను పురస్కరించుకుని జిల్లాలో పలుచోట్ల ఉత్సవాలు, ఊరేగింపులు జరుగునున్న నేపథ్యంలో క్లిష్టతర ప్రాంతాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. ఉత్సవాలు, ఊరేగింపులు నిర్వహించే క్రమంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా నిర్వాహకులు భాధ్యతను వహించాలని అన్నారు. ఊరేగింపును తగిన సమయాలలో వారికి కేటాయించిన మార్గాలలో మాత్రమే నిర్వహిం చాలని సూచించారు. దసరా సందర్భంగా బంధు వుల ఇంటికి లేదా యాత్రలకు వెళ్లేవారు వారి ఇళ్లల్లో విలవైన వస్తువులను ఉంచరాదని, బ్యాంకులలో భద్రపరుచుకోవాలని తెలియజేశారు. అంతేకాక ఎపి పోలీస్ డిపార్ట్మెంట్ వారు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంకు అనుసంధానం చేసి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. దీనికొరకు ఎల్‌హెచ్ఎమ్ఎస్‌యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. యాప్ ద్వారా రిక్వెస్ట్ పెట్టుకున్నట్లయితే, మీ పరిధిలో గల పోలీస్ స్టేషన్ నుంచి పోలీసులు మీ ఇంటికి వచ్చి కెమెరాను ఫిక్స్ చేసి నిరంతరం కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షిస్తారని తెలియజేశారు. ఈ సదుపాయం కోసం ఎటువంటి ఖర్చు ఉండదు, కేవలం రిజిస్ట్రేషన్ చేసుకోవడం సరి పోతుందని తెలియజేశారు.

డెల్టా ఆయకట్టును కాపాడుకోవాలి: ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - కొత్తపేట

గోదావరి డెల్టా ఆయకట్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని శాసనసభలో కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం ఆయన శాసనసభలో మాట్లాడుతూ సర్ ఆర్థర్ కాటన్ 150 ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన గోదావరి డెల్టా వ్యవస్థ ప్రస్తుతం శిథిలావస్థకు చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 10లక్షల ఎకరాలకు గోదావరి జిల్లాల్లో తూర్పు, సెంట్రల్, పశ్చిమ డెల్టా అనే మూడు వ్యవస్థలుగా సాగునీరు, మురుగునీరు పారుదల అందించే వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారై మెరకలు, మేటలు, ఆక్రమణలతో పూడుకుపోయి వరదల సమయంలో సముద్రంలోకి నీరు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కోనసీమ ప్రాంతం నుంచే మొత్తం గోదావరి నీరు సముద్రంలోకి చేరాలన్నారు. సాగునీరు విడుదల సమయంలో సైతం లెవెల్స్ మెయింటెనన్స్ కుదరక రబీ సమయంలో రైతులకు సాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కోనసీమ ప్రాంతం సెంట్రల్ డెల్టా పరిధిలో ఉండి 2.20లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. 5 నియోజకవర్గాల్లో లాకులు, డిపిలు, యుటిలు, సైఫన్లు శిథిలావస్థలో ఉండి సాగునీటి పారుదల, మురుగునీటి పారుదల వ్యవస్థలు సక్రమ ంగా జరగడం లేదన్నారు. 150ఏళ్ల నాటి వ్యవస్థను పునర్నిర్మాణం చేయాలన్నారు. ప్రధానంగా సెంట్రల్ డెల్టాకు ఆయువుపట్టులాంటి లొల్లలాకులను పునర్నిర్మాణం చేయాలన్నారు. లొల్లలాకులు దెబ్బతింటే మొత్తం కోనసీమకు సాగునీటి సరఫరా దెబ్బతింటుందన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఉన్న లొల్ల లాకులతో పాటు చొప్పెల్ల, ఆలమూరు , పలివెల, వాడపాలెం, గోపాలపురం లాకులు మొత్తం ఆరు లాకులను పునర్నిర్మాణం చేయాల న్నారు. రాష్ట్రవ్యాప్తంగా నూతన ఆయకట్టు ఏర్పాటులో కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రశంసిస్తూనే ఉన్న ఆయకట్టును స్థిరీకరిం చాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త ఆయకట్టు ఏర్పాటుకు కృషిచేస్తూనే నాబార్డు లేదా ప్రపంచబ్యాంకు నిధులను సమీకరించి గోదావరి డెల్టా వ్యవస్థను దశలవారీగా, నాలుగైదు సంవత్సరాల్లో అయినా శిథిలమైన లాకులు తదితర వ్యవస్థల పునర్నిర్మాణాలు చేపట్టి గోదావరి డెల్టా వ్యవస్థను ఆధునికీకరించాలని కోరారు.

సబ్ జైలును సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రాపురం సబ్ జైలును లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రిమాండ్‌లో ఉన్న ఖైదీల వివరాలు సంబంధించి రికార్డులను ఆయన పరిశీలించారు. రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. సత్ ప్రవర్తనతో మెలగాలని వారికి సూచించారు. బెయిల్ కొరకు న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్థోమత లేని పేద వర్గాల వారికి మండల లోక్ అదాలత్ ద్వారా న్యాయవాదిని ఏర్పాటుచేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వరరావు, ఆర్‌డిఒ డి.అఖిల, వైద్యాధికారులు బివివి.సత్యనారాయణ, డిహెచ్. సుధీర్, విద్యాశాఖ అధికారి పి.రామ లక్ష్మణమూర్తి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎకె.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.రామారావు

మేధో సంపత్తి-రాజ్యాంగంపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవల్లి గోపాలరావు అధ్యక్షతన బార్ అసోసియేషన్ భవనంలో మేథోసంపత్తి - రాజ్యాంగం అనే అంశంపై ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సు శనివారం నిర్వహించారు. యుఎన్ఒ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రామారావు పాల్గొని మాట్లాడుతూ ఆవిష్కరణ సృష్టికర్తల హక్కులను రక్షించడం ద్వారా సజనాత్మకత ఆవిష్కరణలను మేథోసంపత్తి ప్రోత్సహిస్తుందని అన్నారు. న్యాయవాద వృత్తి ఒక ప్రత్యేకమైనదని అన్నారు. సమాజాన్ని ఒక నిర్మాణాత్మక దిశలో నిర్మించే ఇంజనీరు న్యాయవాది అని, సాధారణ న్యాయవాద వృత్తి నుంచి అంతర్జాతీయ న్యాయస్థానం వరకు కూడా న్యాయవాదుల సేవలు కొనియా డదగినవి అని వివరించారు. వాణిజ్య రహ స్యాలు వ్యాపారానికి పోటీతత్వాన్ని ఇచ్చే గోప్యమైన సమాచారం కూడా ఈ మేథో సంపత్తి అంది స్తుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ కార్యదర్శి బొడ్డు వరాహ నరసింహమూర్తి, ట్రెజరర్ చింతపల్లి శ్రీని వాసు, ఎజిపి లకాని పద్మ కమల కుమారి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పిల్లి మురళీమోహన వెంకటరమణ, సీనియర్ న్యాయ వాదులు ఆర్ ఆర్‌కెపి.జానకి, డిపి శాస్త్రి, వై.దుర్గాప్రసాద్, కాకినాడ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలో సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కె.గంగవరం ఎంపిపి పంపన నాగమణి అన్నారు. కె.గంగవరం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఆమె అధ్యక్షతన శనివారం నిర్వహించారు. మండలంలో పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. సమావేశంలో జగనన్న కాలనీలో మిగిలిన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటున్నాం అంటూ నోటీసులు ఇవ్వడంపై ఎర్రపోతవరం గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబు హౌసింగ్ అధికారులు నిలదీశారు. దీనిపై గ్రామ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి ప్రజాప్రతినిధులకు, ఆయా ఇంటి స్థలాల యజమాను లకు తెలియజేయాలని అటువంటిదేమీ లేకుండా నేరుగా నోటీసులు ఇవ్వడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇకపై నోటీసులు ఇచ్చే అంశాన్ని ప్రజాప్రతినిధుల దష్టికి తీసుకువస్తామని హౌసింగ్ ఎఇ ఎస్.రాంబాబు తెలిపారు. అదేవిధంగా మండలంలోని కూళ్లలతో పాటు పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్య వేధిస్తోందని కూళ్ల గ్రామ సర్పంచ్ చిల్లి నాగేశ్వరరావు విద్యుత్ శాఖ అధికారులకు తెలియ జేశారు. చాలాకాలంగా సమస్య ఉన్నప్పటికీ పరిష్కారం కావడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు సమావేశంలో తెలిపారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల పనితీరుపై సమీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్‌పి టిసి సభ్యురాలు ఓబులేని వరలక్ష్మి, తహశీల్దార్ ప్రసాద్, మండల అడ్మినిస్ట్రేటివ్ అధికారి, వివిధ శాఖల అధికారులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కార్యదర్శులు సమావేశానికి హాజరయ్యారు.

సమావేశంలో పాల్గొన్న ఎంపిపి, అధికారులు

దీర్ఘకాలిక రుణాలపై ఒటిఎస్ అమలు

ప్రజాశక్తి - మామిడికుదురు

వాయిదా మీరిన దీర్ఘకాలిక రుణాలపై ఒటిఎస్ అమలు చేయాలని నగరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సమావేశంలో తీర్మానం చేశారు. ఛైర్మన్ ఈలి శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రైతు నేస్తం ద్వారా ఎకరానికి రూ.8 లక్షల వరకు రుణాలు ఇవ్వాలని తీర్మానించామని తెలిపారు. శిథిల స్థితికి చేరిన సొసైటీ భవనాలు స్థానే నూతన భవన నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సభ్యులను చేర్చుకొనుట, పాత ఫర్నీచర్ వేలం వేసి కొత్త ఫర్నీచర్ కొనుగోలుపై చర్చించారు. సమావేశంలో సభ్యులు కాకి శ్రీనివాస్, ఎం.సత్యనారాయణ, సిఇఒ అడబాల పెద్దిరాజు, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ శ్రీనివాసరావు

వెంకటేశ్వరరావుకు ప్రముఖుల సత్కారం

ప్రజాశక్తి - అంబాజీపేట

రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డు డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన శిరిగినీడి వెంకటేశ్వరరావు ను శనివారం మాచవరంలో ఆయన స్వగృహం వద్ద పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలి శారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకోలను తాతాజీ (అమలాపురం) కాపు టీచర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు నాగిరెడ్డి శివప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీరామచంద్రమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి నందెపు శ్రీనివాస్, నిమ్మన సత్యనారాయణ, సుంకర బాలాజీ, తదితరులు వెంకటేశ్వరరావును శాలువా కప్పి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు, రైతులకు మెరుగైన సేవలందిస్తూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని అభిలాషించారు.

వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న తాతాజీ తదితరులు

పంచాయతీల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వం నిరంతరం గ్రామ పంచాయతీల అభ్యున్నతికి చర్యలు చేపట్టిందని ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, కార్య దర్శులకు సొంత వనరులు-అభివృద్ధి అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు సొంత వనరు లను అన్వేషించుకోవడం ద్వారా ఆదాయాన్ని సమ కూర్చుకుని అభివృద్ధి చెందాలని ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గాలు ఆగ్రామ ప్రజలపై ఎటువంటి భారాన్ని మోప కుండా ప్రత్యామ్నాయ మార్గాలు అవలంభించి ఆదాయ వనరులను సమ కూర్చు కోవాలన్నారు. అనంతరం గ్రామాల వారీగా చేపడుతున్న అభివృద్ధి పనుల ప్రగతిని అడిగి తెలుసుకుని పలు సూచనలు, సలహాలను అందజేశారు. కేంద్ర ప్రభుత్వం నిరంతరం గ్రామ పంచాయతీల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎంవి.మెహెర్ ప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ కె.శ్రీనివాసరావు, కంప్యూటర్ ఆపరేటర్ షేక్ వలీ, జూనియర్ అసిస్టెంట్ కె.సతీష్‌మోహన్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన వారితో ఎంపిడిఒ

ఇరుకురోడ్డులో ఇరుక్కుపోయిన ఆర్‌టిసి బస్సులు

లొల్ల లాకుల వద్ద ట్రాఫిక్ అవస్థలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని లొల్ల లాకులు వద్ద ఆర్అండ్‌బి రోడ్డు ఇరుకుగా ఉండటంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. శనివారం వచ్చిందంటే వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వెళ్లే యాత్రికులతో బొబ్బర్లంక నుంచి రావులపాలెం వరకు రద్దీగా ఉంటుంది. ముక్తేశ్వరం బ్యాంక్ కెనాల్‌పై ఉన్న వంతెన జలమార్గం ద్వారా లాంచీలు, పడవలు వెళ్లే వంతెన కూడా ఉండడంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో ప్రయాణికులు గంటలు తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. ప్రతి శనివారం పోలీసులు ఇక్కడ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసేవారు కానీ ఇప్పుడు వారు పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు ప్రయాణికులు అంటున్నారు.

వైఎస్.జగన్‌తో ఫణి(ఫైల్ ఫొటో)

వైసిపి అమలాపురం నియోజకవర్గ యువత అధ్యక్షునిగా ఫణి

ప్రజాశక్తి - అమలాపురం

వైసిపి అ మలాపురం నియోజకవర్గ యువత అధ్యక్షునిగా పట్టణానికి చెందిన యువజన నాయకుడు దూడల మణీంద్ర (ఫణి) నియమితులయ్యా రు. ఈ సందర్భంగా వైసిపి కేంద్ర కార్యాలయం శనివారం ప్రకటన విడుదల చేసింది. యువజన విభాగం అధ్యక్షునిగా మణీంద్ర(ఫణి) నియామకంపై మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, డాక్టర్ శ్రీకాంత్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

జనార్ధన స్వామిని దర్శించుకున్న ట్రాన్స్‌కో ఎడిఇ

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక జనార్ధన స్వామి దేవస్థానానికి శనివారం మండపేట ట్రాన్స్‌కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.శ్రీధర్ దర్శించుకున్నారు. శ్రీధర్ మాట్లాడుతూ ఆలయానికి విద్యుత్ అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు.

కార్టూ'నిజం'

సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

సచివాలయం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సచివాలయ ఉద్యోగులు అందజేశారు. ఉద్యోగులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రంలు సమ ర్పించి, ఈనెల 23వ తేదీ నుంచి వివిధ దశాలలో అనేక ఉద్యమాలు చేస్తున్నామని, వాలంటీర్ల స్థాయి సర్వేల నుంచి మినహాఇంపు ఇవ్వాలని, రాష్ట్ర జెఎసి నాయకులను చర్చలకు ఆహ్వానించి పరిష్క రించా లని కోరుతూ గాంధీ, అంబేద్కర్‌లు కలలు కన్న గ్రామస్వరాజ్యం స్థాపన లక్ష్యాలకు అనుగుణంగా సచి వాలయ ఉద్యోగులు పనిచేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు మద్దాల బాపూజీ, ఛైర్మన్ విత్తనాల హరికృష్ణ, వైస్ ఛైర్మన్ పులగం రామారెడ్డి, కన్వీనర్ రుద్రాక్షుల దుర్గా ప్రసాద్, కో- కన్వీనర్ చోళ్లంగి సత్యనారాయణ, నాయకులు ఎమ్.గంగరాజు, సత్యవాణి, సుమ, శివ రామకృష్ణ, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం

ప్రజాశక్తి - మామిడికుదురు

కూటమి ప్రభుత్వము అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తామని వైసిపి సీనియర్ నేత నీతిపూడి గణేష్ బాబు పేర్కొన్నారు. నగరంలో మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము, పరిశీలకులు మొల్లేటి త్రిమూర్తులు ఆధ్వర్యంలో శనివారం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలో పేతం చేసేందుకు పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించి అనుబంధ కమిటీలు నియమిస్తామన్నారు. సమావేశంలో బత్తుల గంగారత్నం, వానరాశి బుజ్జి, అన్వర్ తాహెర్ హుస్సేన్, కడలి శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక గడియార స్తంభం సెంటర్లో పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిలారెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం దొంగ ఓట్లతో గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతకాల కార్యక్రమం చేపట్టారు. ఎంతో ఉత్సాహంగా ఓటర్లు పాల్గొని యువ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు చోర్ పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలాపురం నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అయితాబత్తుల సుభాషిణి, కెకెసి రాష్ట్ర అధికార ప్రతినిధి, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణారావు, ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, బిసి సెల్ మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుడిపూడి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల ప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

29న కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం శనివారం ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న సోమవారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాలు నందు ఛైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు వివిధ శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని కమిషనర్ కోరారు.

29న మందపల్లిలో సామూహిక అక్షరాభ్యాసాలు

ప్రజాశక్తి - కొత్తపేట

మందపల్లిలో వేంచేసియున్న మందేశ్వర స్వామి దేవస్థానం నందు దేవి శరన్న వరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం ఉదయం 9 గంటలకు ఉచిత 'సామూహిక అక్షరాభ్యాసాలు సరస్వతీ పూజ, సామూహిక కుంకుమ పూజలు దేవాలయ అర్చకులు, ఆధ్వర్యంలో నిర్వహిస్తారని సహాయ కమిషనర్, ఇఒ దారపురెడ్డి సురేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పూజల్లో చిన్నారులు, విద్యార్థులు, యాత్రికులు పాల్గొనాలని ఆయన తెలిపారు.

నేరాలు ఘోరాలు

గోదావరిలో ఇద్దరు గల్లంతు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పుష్కర్ ఘాటులో శనివారం సాయంత్రం ఇద్దరు గల్లంతయ్యారు. త్రీటౌన్‌ పరిధిలోని చెందిన రాయుడు వీరబాబు, రాజమహేంద్రవరానికి చెందిన గుబ్బల బాపిరాజు స్నానం చేసేందుకు పుష్కర్ ఘాట్‌కు వెళ్లారు. బాపిరాజు భవాని దీక్షలో ఉండటంతో స్నానం చేసేందుకు రాగా అతనితోపాటు బాపిరాజు వచ్చాడు. గోదావరి వరద ఉధృతి అధికంగా ఉండటంతో స్నానానికి దిగిన ఇద్దరూ గల్లంతయ్యారు. సమాచారం తెలిసిన వెంటనే త్రీ టౌన్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అయినా ఫలితం లేకపోవడంతో ఆదివారం గాలింపు చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు. పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గల్లంతైన వారి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గల్లంతైన వారి ఆచూకీ లభించేంత వరకు పుష్కర్ ఘాట్‌లోనే ఉంటాం అనడంతో పోలీసులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం మురారి జాతీయ రహదారిపై మోటార్ సైకిల్‌పై వెళుతున్న ఒక వ్యక్తిని జగ్గంపేట వైపు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గండేపల్లి గ్రామానికి చెందిన బోనకూరి రంగబాబు(40) అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలానికి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న అతని జిఎస్‌ఎల్‌కు తరలించారు. స్థానిక ఎస్‌ఐ శివనాగ నెంబర్ బోర్డు ద్వారా కారుని వెంబడించడంతో ఆచూకీ లభ్యమైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం అతని మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

సెల్‌ఫోన్ దొంగ అరెస్ట్

ప్రజాశక్తి - సామర్లకోట

భీమేశ్వరాలయంలో దర్శనానికి వెళుతున్న దంపతులను బెదిరించి మొబైల్ ఫోన్ లాక్కొని పారిపోయిన దొంగను పోలీసులు కేవలం 12 గంటల్లోనే అరెస్టు చేశారు. సామర్లకోట సిఐ ఎ.కృష్ణ భగవాన్ తెలిపిన వివరాల ప్రకారం...జగన్నపు కాలనీలో చెందిన శివాజీ, అతని భార్య వద్ద శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఆలయానికి వెళుతుండగా, స్థానిక గాంధీ బొమ్మ వద్ద పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు గ్రామానికి చెందిన వేకల రాము సిమెంట్ ఇటుకతో బెదిరించి, శివాజీ జేబులో ఉన్న మొబైల్ ఫోన్ లాక్కొని రైల్వే స్టేషన్ వైపు పారిపోయాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి సిసి కెమెరాల ఆధారంగా దొంగను గుర్తించారు. సాయంత్రం 6 గంటల సమయంలో కాకినాడ రోడ్డులోని ఐదు తూముల వద్ద అతనిని అరెస్టు చేసి, ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

దొంగతనం కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ట్రాక్టర్ బేరింగ్ల దొంగతనం కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎస్.కె.రాజేష్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఆయన వివరాలను వెల్లడించారు. ఎన్.కొత్తపల్లికి చెందిన కోడూరు సుబ్బారావు గ్రామంలో ట్రాక్టర్ స్పేర్‌పార్ట్స్ వ్యాపారం చేస్తూ ఇంటిని గ్రామానికి చెందిన వాతాడ వెంకటేశ్వరరావుకు అప్పగించి సుబ్బారావు హైదరాబాదులో ఉంటున్నారు. ఈ నెల 21న స్పేర్ పార్ట్స్ ఉన్న ఇంటి తలుపులు పగలగొట్టి దొంగతనం జరిగినట్లు గుర్తించారు. రూ.36 వేలు విలువచేసే 60 ట్రాక్టర్ బేరింగ్‌లు దొంగతనం జరిగినట్లు గుర్తించి వెంకటేశ్వరరావు తమకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపినట్లు తెలిపారు. శనివారం ఎన్.కొత్తపల్లిలో దొంగతనానికి గురైన 60 బేరింగ్‌లతో ఆటోలో వెళుతున్న యలమంచిలి శివారావు, లంకె బ్రహ్మాజీ, ఆదివారపుపేట గణపతిలను పట్టుకుని ఆటో సీజ్ చేసి నిందితులను అరెస్టు చేసి అమలాపురం కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - నల్లజర్ల

నడిచి వెళుతున్న భవాని మాలధారులను బైక్ ఢీకొన్న సంఘటనలో వాహనచోదకుడు తానం ప్రేమ్ కుమార్ (23) తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని దూబచర్ల సర్వీసు రోడ్డులో ఇటుకల బట్టీ సమీపంలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. కాకినాడ జిల్లా కొత్త ఇసుకపల్లి గ్రామానికి చెందిన 13 మంది భవానీ మాలధారులు విజయవాడ దుర్గ గుడికి కాలినడకన వెళుతుండగా మండలంలోని గంటావారిగూడెంకు చెందిన ప్రేమ్ కుమార్ వీరిని వెనుక నుండి ఢీ కొట్టాడు. కొత్త ఇసుకపల్లి గ్రామానికి చెందిన భవాని మాలధారుడు పెంకె లోవరాజుకు కాలు విరగ్గా, ప్రేమకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శోభనాద్రి తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కరప

మండలంలోని జడ్.భావారంలో స్థానిక నాయకుల శాఖ వంశీ, బుంగ బాబి, గున్నం శ్రీను ఆధ్వర్యంలో ఎంవిహెచ్ కేర్ బెట్టి ఎస్టేట్ల సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ మేఘన వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురికి శస్త్రచికిత్సలు చేయాల్సినవారిని గుర్తించారు. వారికి త్వరలోనే శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు భోగిరెడ్డి గంగాధర్, బందారు మురళీ, కోటగిరి మహేంద్రబాబు, గున్నం ఉదయ్, పుల్లయ్య ప్రసాద్, పలివెల అప్పారావు, గుబ్బల భాస్కరరావు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని హుస్సేన్‌పురం గ్రామానికి చెందిన గణిశెట్టి గీతా మాధవ్‌కు సిఎం సహాయనిధి నుంచి విడుదలైన రూ.30,541 విలువైన చెక్కును శనివారం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ నిమ్మకాయల చినరాజప్ప అందజేశారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ పురం గ్రామ టిడిపి అధ్యక్షుడు చల్లా బుజ్జి, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

ధరల వాత, ఛార్జీల మోత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

దసరా పండుగ వేళ ధరల వాత, ప్రయాణ ఛార్జీల మోతతో కలవరం నెలకొంది. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలను పండుగలు అద్దం పడుతుంటాయి. ప్రతి ఇంటిలోనూ దినాన్ని కేరింతలు, బంధువుల సందళ్లతో పండుగ సంబరాలు మిన్నంటుతాయి. అయితే ప్రస్తుతం ఈ వేడుకలు సామాన్యులకు దూరం అవుతున్నాయి. కేవలం సంపన్న కుటుంబాలకు మాత్రమే పరిమితం అయ్యే పరిస్థితి నెలకొంది. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో కొన్ని కుటుంబాలు తప్పని సరి పరిస్థితుల్లో బంధువులను ఆహ్వానించగా మరి కొన్ని కుటుంబాలు తమ ఇంట్లోనే పండగ నిర్వహించుకునే మనం అవలంబించక తప్పడం లేదు. ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకుల ధరలు గణనీయంగా పెరిగిన విషయం విదితమే. జిఎస్‌టి శ్లాబు ధరల తగ్గింపు మేడిపండు చందంలా మారింది. దీంతో కొనుగోలుదారులతో పాటు వ్యాపారులు సైతం నివ్వెరపోతున్నారు. మరోవైపు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆర్‌టిసి ప్రత్యేక సర్వీసులకు మంగళం పలికింది. దీంతో ప్రయాణీకుల జేబులకు చిల్లు పడుతోంది. నలుగురు సభ్యులు ఉన్న ఓ కుటుంబం హైద్రాబాద్ నుంచి ఇక్కడకు వచ్చి తిరిగి వెళ్లాలంటేనే రూ.10 వేలు పై మాటే. దీంతో సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి.

గోదావరి

గోదావరి వరదలు పరివాహక ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. జులై, ఆగస్టు నెలల్లో పలు మార్లు వరద ఉధృతి పెరిగిన విషయం విదితమే. తాజాగా మరోసారి వరద ఉధృతి పెరగటంతో లంక గ్రామాల ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గత కొన్ని రోజులుగా ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న వర్షాలతో పాటు జిల్లాలోనూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతి క్రమ క్రమంగా పెరుగుతోంది. అయితే గడిచిన పది రోజులలో తగ్గుతూ... పెరుగుతూ దోబూచులాడుతోంది. తాజాగా ధవళేశ్వరంలోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక ప్రకటించే అవకాశాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాలలోని లంక గ్రామాల్లో నివసించే ప్రజలు బిక్కు, బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికే కొన్ని లంకల్లో ప్రజలు అప్రమత్తం కావాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. వరదల నేపథ్యంలో త్వరితగతిన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో సౌకర్యాలు, వసతులు కల్పించాలని ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వరద బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పాలకుల ప్రచార ఆర్భాటం

పాలకుల ప్రచార ఆర్భాటానికి డిఎస్‌సి విజేతలకు నియామక పత్రాల పంపిణీ దర్పణం పట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చిన తర్వాత ప్రకటించిన తొలి డిఎస్‌సికి జిల్లా వ్యాప్తంగా వేలాది మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. అయితే ఫలితాల అనంతరం కొలువుల సాధించిన ఉపాధ్యాయులు ప్రస్తుతం శిక్షణలో ఉన్నారు. నియామక పత్రాల పంపిణీకి ప్రకటించిన తేదీలను సైతం మార్పులు చేయటతో అభ్యర్థులు ఒకింత నిరుత్సాహానికి గురయ్యారు. అయితే రోజుల వ్యవధిలోనే వారిని విజయవాడకు పిలిపించి నియామక పత్రాలు అందజే యటంతో కొంత ఊరట లభించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర కేంద్రానికి పిలిచి నియామక పత్రాలు అంద జేయటం రాజకీయ రంగు తేటతెల్లమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రతి ఏటా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేస్తామంటూ విద్యాశాఖ మంత్రి లోకేష్ చేసిన ప్రకటన నిరుద్యోగులలో ఉత్సాహాన్ని నింపింది. అయితే ఈ హామీని ఏ మేరకు ఆచరణలో అమలు చేస్తారో వేచి

చూడాల్సి ఉంది.

పని గంటల పెంపుదలపై ఆగ్రహం

కార్మికులు, ఉద్యోగుల పని గంటలను పెంపుదలపై ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఇప్పటి వరకూ ఉన్న 8 గంటల నుంచి 10 గంటలకు పెంచడం కూటమి ప్రభుత్వ కార్మికులు, ఉద్యోగుల పట్ల చిన్నచూపును తేటతెల్లం చేసింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణపై దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఆందోళనలు మిన్నంటిన విషయం విధితమే అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అదే బాటలో నిర్ణయాలు చేయటం విమర్శలకు దారి తీసింది. ఇప్పటికైనా పునరాలోచించి ఉపసంహరించుకోకపోతే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదు.

మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ

శాంతి భద్రతలకు విఘాతమైన ఫ్లెక్సీలు తొలగించాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని నగరం ఎస్ఐ చైతన్యకుమార్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సర్పంచ్‌లకు కార్యదర్శులకు శనివారం ఏర్పాటు చేసిన ఆర్థిక వనరుల పెంపు నిర్వహణపై శిక్షణా సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు శాంతిభద్రతల సమస్యగా మారుతున్నాయని పేర్కొ న్నారు. ఎంపిడిఒ భవాని మాట్లాడుతూ పాలకవర్గాలు గ్రామ ప్రజలపై భారాలు మోపకుండా ప్రత్యా మాయ మార్గాల ద్వారా ఆదాయ వనరులు సమకూర్చుకోవాలన్నారు. డిప్యూటీ ఎంపిడిఒ అడబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చన్నారు.ట్రైనర్ వెంకన్న పలు అంశాలపై అవగాహన కల్పించారు ఈ సమావేశంలో మండల పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

అమ్మవారిని దర్శించుకున్న టివి నటి వర్ష

ప్రజాశక్తి-కడియం

మండల కేంద్రమైన కడియం దేవిచౌక్‌లోని శ్రీదేవి అమ్మవారిని జబర్దస్త్ నటి వర్ష శనివారం దర్శించుకున్నారు. ఇక్కడ అమ్మవారి విశిష్టత గూర్చి తెలుసుకుని వచ్చినట్లు వర్ష పేర్కొన్నారు. శ్రీదేవి ఉత్సవ కమిటీ, శ్రీ విఘ్నేశ్వర తాపీ పనివార్ల సంఘం సభ్యులు వర్ష ను సాధరంగా ఆహ్వానించారు.

అమ్మ వారి సన్నిధిలో బుల్లితెర నటి వర్ష

ఎంఎల్‌ఎ బాలకృష్ణ వ్యాఖ్యలు దురదృష్టకరం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అసెంబ్లీ సాక్షిగా హిందూపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలు దురదృష్టకరమని దీనికి తక్షణమే అసెంబ్లీ సాక్షిగా క్షమాపణ చెప్పాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి పితాని బాలకృష్ణ డిమాండ్ చేశారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన చట్ట సభలను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. బాలకృష్ణ బాధ్యతా రాహిత్యంగా మాట్లాడటం సభను అగౌరవ పరచడమేనన్నారు. అలాగే ప్రముఖ సినీనటుడు చిరంజీవిని అవమానించడం అంటే ఆయన అభిమానులను అవమానించడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు పెదవి విప్పకపోవడం మరీ ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. తన సొంత అన్నను శాసనసభ సాక్షిగా అవమానకరమైన మాటలు మాట్లాడినా జనసేన నేత పవన్ కళ్యాణ్ స్పందించకపోవడం సిగ్గుచేటని పితాని బాలకృష్ణ అన్నారు. దీనిపై ఇప్పటికైనా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ నాయకుడు జగన్‌కి బాలకృష్ణ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. **ఉప్పలగుప్తం:** హిందూపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణ అసెంబ్లీలో మాజీ సిఎం వైఎస్.జగన్‌పై చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉన్నాయని వైసిపి జిల్లా కార్యదర్శి పొగాకు శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్.యానాంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీను మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎంగా అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి చేసిన వైఎస్.జగన్‌పై శాసనసభలో బాలకృష్ణ అభ్యంతరకర వ్యాఖలు చేసి కించాపరిచారన్నారు. అలాగే సినీ నటుడు చిరంజీవిని కూడా బాలకృష్ణ కించపరచడాన్ని చిరంజీవి అభిమానులను తీవ్ర మనో వేదనకు గురి చేసిందన్నారు. జగన్‌ను, చిరంజీవిని కించపరిచిన బాలకృష్ణ అదే శాసనసభలో క్షమాపణలు చెప్పాలని శ్రీను డిమాండ్ చేశారు.

జిఎస్‌టిపై ప్రజలకు అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-గోపాలపురం

ఇటీవల మార్పు చేసిన జిఎస్‌టిలపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ టి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశంలో జిఎస్‌టిపై గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఎంపిడిఒ సుజాత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల జిఎస్‌టిలను మార్పు చేసి తగ్గించినట్టు తెలిపారు. అయినప్పటికీ కొంతమంది వ్యాపారులు జిఎస్‌టి తగ్గించినప్పటికీ కొన్ని వస్తువులను పాతధరలకే అమ్మడానికి ప్రయత్నిస్తుంటారని అందుచేత అలా మోసపోకుండా కొన్ని రకాల వస్తువులపై ప్రభుత్వం జిఎస్‌టి తగ్గించిందన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి గ్రామంలో జిఎస్‌టిపై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి వారికి అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు.

రావులపాలెం లో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా సంఘాలు

మన డబ్బులు-మన లెక్కలపై ర్యాలీ

ప్రజాశక్తి -రావులపాలెం

మండల కేంద్రంలో మహిళా కార్యాలయం పరిధిలోని అమతవర్షిణి విఒ ఆధ్వర్యంలో మహి ళా స్వయం సహాయక బందాల ఎస్‌హెచ్‌జి సభ్యులతో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతకు తోడ్పడే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన డబ్బులు–మన లెక్కలు యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా మహిళలు తమ పొదుపులు, అప్పులు, ఆర్థిక లావాదేవీల వివరాలను పారదర్శకంగా తెలుసుకోవచ్చని అధికారులు వివరించారు. ఉమెన్ పవర్ పేరుతో ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉన్న ఈ యాప్‌ను సభ్యులు తమ వ్యక్తిగత ఐడి నంబర్ ఉపయో గించి సులభంగా వినియోగించుకోవచ్చన్నారు. సంఘాల కార్యకలాపాల్లో పూర్తి పారదర్శకత నెలకొని, మోసాలకు తావు ఉండదన్నారు. గ్రామంలో నిర్వహించిన ర్యాలీకి స్థానికులు విశేషంగా స్పందించారు. కార్య క్రమంలో ఎలిసి సిసిలు, ఎపిఎం కె.విజయ్, క్లస్టర్‌సిసి,విఒఎలు, ఈనారి సభ్యులు పాల్గొన్నారు.

బస్టాండ్ వద్ద వాహనాలు, ఫ్లెక్సీలతో అవస్థలు

ప్రజాశక్తి–చాగల్లు

చాగల్లులో బస్టాండ్ వద్ద వాహనాలు, ఫ్లెక్సీలు అడ్డు ఉండడంతో ప్రయానికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పండుగల సమయంలో బస్సులో ప్రయాణం చేయడానికి బస్టాండ్‌లోకి వెళ్లడానికి చాలా ఇబ్బందిగా ఉంటోంది. పారిశుధ్యం శుభ్రం లేకపోవడంతో రాత్రి సమయంలో లైట్ లేకపోవడంతో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నట్టు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ పెట్టడంతో మహిళలు ఎక్కువగా ప్రయాణం చేస్తున్నారని, బస్టాండ్‌లో మౌలిక సదుపాయాల్లేక చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. చాగల్లు మండలంలో ధారవరం జంక్షన్, బ్రాహ్మణగూడెం, గరప్పాడు, ఎస్.ముప్పవరం, ఊనగట్ల, చాగల్లులో మూడు బస్టాండ్లు, మీనానగరంలో బస్టాండ్ శిథిలావస్థకు చేరాయని వెంటనే సంబంధిత అధికారులు సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌పై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకంలో భాగంగా శనివారం పలుచోట్ల మహిళలకు వైద్యశిబిరాలు, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. వైద్యాధికారులు, ఎఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొ న్నారు. మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని పలు సూచనలు చేశారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. **ఆలమూరు:** మండలంలోని బడుగువానిలంకలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకంలో భాగంగా సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి అధ్యక్షతన ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ నివారణకు వారంతా ప్రతిజ్ఞ చేశారు. అలాగే అంగన్వాడీలు ఏర్పా టు చేసిన పౌష్టికాహార కిట్లను గర్భిణీలకు అందజేశారు. కార్యక్రమంలో నేతలు పాలూరి గోవిందరాజు, దూలం రాంబాబు, పడాల అమ్మిరాజు, మండపల్లి సోమశేఖర్, కార్యదర్శి సిహెచ్.వెంకటరెడ్డి, హెల్త్ విస్తరణ అధికారి కె.జ్యోతి కుమార్, సచివాలయ, హెల్త్ సిబ్బందులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** టేకి గ్రామంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారి యు.పూర్ణిమ ఆదేశాల మేరకు పోషణ మాసం కార్యక్రమం జరిగింది. సర్పంచ్ కుక్కల నాగమణి అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి మాట్లాడారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఐ.మాణిక్యం, ఎంపిటిసి సభ్యురాలు ఉమ్మడిశెట్టి వీరవేణి, గర్భిణలు బాలింతలు, తల్లులు, అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** లూటుకుర్రు, నగరం పిహెచ్‌సిల వైద్యాధికారులు డాక్టర్ కె.సత్యవతి, డాక్టర్ జాన్ లెవీల ఆధ్వర్యంలో ఆదుర్రు, బి.దొడ్డవరంల నందు 'మహిళలు ఆరోగ్యము శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని సర్పంచ్ బల్ల శ్రీనివాసరావు, చెల్లుబోయిన శివరామసుబ్రహ్మణ్యంబ్రహ్మణ్యంలు ప్రారంభిం చారు కార్యక్రమంలో కోటిపల్లి సాయిబాబు, ఎంఎంసి డైరెక్టర్ పినిశెట్టి చంద్రశేఖర్, పెదసింగ్ లక్ష్మీనరసింహస్వామి, నక్కా త్రిసులోచన రావు, హుస్సేన్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** మండలంలోని జగన్నాయుకుల పాలెంగ్రామ సచివాలయంలో ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఆయుష్ డాక్టర్ ప్రతిభ మాట్లాడుతూ మొత్తం 144 మందికి వైద్యసేవలు అందించామన్నారు. కార్యక్రమంలో జగన్నాయికులపాలెం సర్పంచ్ అనిశెట్టి రామకృష్ణ, ఆదివారపుపేట సర్ప ంచ్ నక్కిన దొరబాబు, పంచాయతీ సెక్రటరీ మనోజకుమార్, ఆదివారపుపేట సెక్రటరీ, బి.నాయక్ కూటమి నాయకులు చవాకుల సూర్యభాస్కరరావు, పోతాబత్తుల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** మహిళలు పోషకాహారాన్ని తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు సూచించారు. గంగలకుర్రు సచివాలయంలో శనివారం సర్పంచ్ కాండ్రేగుల శ్రీనివాసరావు అధ్యక్షతన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కెవిఎన్.శ్రీనివాస్ వివిధ రకాల వ్యాధుల పట్ల అవగాహన కల్పించి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. రక్తహీనతతో బాధపడుతున్న కిశోర బాలికలకు అవగాహన కల్పించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ.అప్పారావు, వైద్య సిబ్బంది అధికారపు బుజ్జి,నెల్లి చిన్న, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** మండల పరిధి ఈతకోట ఉన్నత పాఠశాలలో పిహెచ్ సి వైద్యుల ఆధ్వర్యంలో శనివారం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల ప్రాంగణంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్యులు స్వాతి,ఆయుష్ వైద్యులు రవిరాజు శేఖర్ పాల్గొన్నారు. మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమంలో కె. ఇందిర, కార్యదర్శి ఎం.సుందర రామలక్ష్మణ శర్మ, ఉప సర్పంచ్ ఏనుగుపల్లి నాగార్జున, గండ్రోతు వీరగోవిందరావు, తెలుగురైత అధ్యక్షుడు యర్రంశెట్టి నాగేశ్వరరావు, అంగన్వాడీ సూపర్ వైజర్ నాగసత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి - రామచంద్రపురం

వైద్య కళాశాలలు ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేశామని 23వ వార్డ్ కౌన్సిలర్, వైసిపి చీఫ్ విప్ వాడ్రేవు సాయి ప్రసాద్ తెలిపారు. వైసిపి ప్రభుత్వం నిర్మించిన ప్రయివేటు కళాశాలలో పూర్తిస్థాయిలో వినియోగించుకుని వైద్య విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం తలపెట్టిన వైద్య కళాశాల ప్రయివేటీకరణను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆ వినతి పత్రంలో విజ్ఞప్తి చేసినట్లు ఆయన విలేకరులకు ఈ సందర్భంగా తెలిపారు. ఆయన వెంట మండపేట నియోజకవర్గం లీగల్ సెల్ ఛైర్మన్ బొడ్డపాటి సురేష్ తదితరులు ఉన్నారు.

మందేశ్వర స్వామి ఆదాయం రూ.1.41 లక్షలు

ప్రజాశక్తి - కొత్తపేట

మందపల్లిలో మందేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం తైలాభిషేకాలద్వారా, అన్నప్రసాదం విరాళాలుగా మొత్తం రూ.1,41, 707 ఆదాయం వచ్చినట్లు సహాయ కమిషనర్, ఇఒ దారపురెడ్డి సురేష్‌బాబు తెలిపారు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు
O.S. No. 32/2017
Between :
అబ్బిరెడ్డి రామ్‌ప్రకాష్ ...ప్లయింటిఫ్
మరియు
1) పల్లా వరలక్ష్మి (died)
2) పల్లా సత్యారావు (died), **వగైరాలు**
...డిఫెండెంట్లు
D_3 - పల్లా సత్యసంతోష్ కుమార్, S/o. లేటు సత్యారావు, C/o. సురేష్ రెన్డల అపర్ణరెడ్డి, హచ్.నెం.2-6-1049/1, రోడ్ నెం.2, స్ట్రీట్ నెం.6, డెపాడిల్స్ హైస్కూల్ ప్రక్కన, కె.ఎల్.ఎన్.రెడ్డి కోలనీ, వరంగల్, తెలంగాణ స్టేట్.
D_4 - ధూలూరి యశోద, W/o. కుమార్, ఫ్లాట్ నెం.501, డోర్.నెం.4-59-17/12, శ్రీ సాయి సంపత్ అపార్ట్‌మెంట్స్, లాసన్స్‌బే కోలనీ, విశాఖపట్నం.
D_5 - పల్లా సరితారమణి, W/o. (లేటు) విజయ్, ఉద్యోగస్తురాలు, డోర్.నెం.3-42/3, పంచాయితీ ఆఫీసు ప్రక్కన, జార్జిపేట, నీలపల్లి గ్రామం, తాళ్ళరేవు మండలం, కాకినాడ జిల్లా.
పై దావాలో మీరు D3, D4 మరియు D5 అయ్యివున్నారు. పైన తెలిపిన దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన దావా **ది. 14-10-2025 సం॥** తేదీన వాయిదా అయ్యివున్నది. కావున పై తేదిన, పైన తెలిపిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానము చేయబడుననియు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
|| By Court Order ||
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

ఒరిజినల్ దస్తావేజు పోయినది
తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారం గ్రామానికి చెందిన కొండేపర్తి కోట సత్యవతి w/o వీర నాగులు లకు చెందిన ఒరిజినల్ దస్తావేజులు సర్వే(నెం.183-2 యం॥సెం॥47.00) తీసుకుని జిరాక్స్ నిమిత్తం కానూరు సెంటర్ కు వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు అందజేయగలరు
కొండేపర్తి కోట సత్యవతి
W/o వీర నాగులు
కానూరు అగ్రహారం గ్రామం
పెరవలి మండలం
తూర్పుగోదావరి జిల్లా
ఫోన్ నెం-8309015061

లింక్ దస్తావేజు పోయినది
వానపల్లి ప్రతీప్ తండ్రి నరసింహమూర్తి డోర్‌నెం.4-71, ఆలమూరు మండలం జొన్నాడ అగ్రహారం కోనసీమ జిల్లాలో నివసిస్తున్న నాయొక్క ఒరిజినల్ లింక్ క్రయ దస్తావేజు **నెం.2034/2012 ది.13-08-2012** ఆలమూరు సబ్‌రిజిష్టర్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన దస్తావేజు **ది.22-09-2025వ** తేదీన బ్యాంక్‌లోన్ నిమిత్తం రాజమండ్రి ప్రకాష్‌నగర్‌లో జిరాక్స్‌కు వెళ్ళు చుండగా ప్రకాష్‌నగర్ రౌండ్‌పార్క్ వద్ద పడిపోయినది. ఎవరికైనా దొరికినయెడల ఈక్రింది ఫోన్ నెంబరుకి తెలియపర్చవలసిందిగా కోరు చున్నాను.
వానపల్లి ప్రతీప్
సెల్ : 9704220242

IN THE COURT OF CHIEF JUDGE - CUM-MACT, CITY CIVIL COURTS.
At: Chatta Bazar, Hyderabad.
MVOP No. 631 of2024
BETWEEN:
Ramu Gottimukkula, ...Petitioner / s.
AND
Sree Srinivasa Travels, & Anothers. ...Respondent/s.
To,
Kumara Swamy Padarapaka, @Kumar Swamy Padarapaka, S/o:Govinda Raju, @Govindaraju (Late), Age:52 years, Occ: Driver, R/o:H.No:4-77, Lingamparthy, Yeleswaram(M), East Godavari-533429. Ph.No:8074664714
Take this Notice that the petitioner herein has filed the above M.V.O.P. against you and another respondent by claiming compensation before the above mentioned Court. Hence the above M.V.O.P. is posted for your appearance and counter. If you fail to appear before the above mentioned Court on **28-11-2025** by **10.30** a.m., the matter will be decided in your absence.
(By Order of the Court)
PUTTA THIRUPATHI REDDY
(AP/52/1996) MA (Eco), LLM (Con)
ADVOCATE
Flat No: 1, Ravi Residency Apartment, H.No:13-4-48/F/1, Opp:Central Bank of India, left side to Rajadhani Theater, Vikas Nagar, Dilsukh Nagar, Hydrabad (Town & Dist.) Telangana (State), PIN:500060. Phone: 9440687160.
Mail id: putta.thirupathireddy@gmail.com

సమానత్వం కోసం పోరాడిన అంబేద్కర్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మహిళా సమానత్వం కోసం పోరాడిన వ్యక్తి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఒకరేననిని రిపబ్లికన్ పార్టీ నాయకుడు పెనుమాల సుధీర్ అన్నారు. మండలంలోని అన్నంపల్లి పంచాయతీ పరిధిలోని రాంజీ నగర్ లో శనివారం జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ అంబేద్కర్ 1951 ఫిబ్రవరి 5న హిందూ కోడ్ బిల్లు ను పార్లమెంట్ లో ప్రవేశపెట్టి, మగ వారితో సమానంగా స్త్రీల కు ఆస్తి హక్కు ను కల్పించడమే కాకుండా ఈనాడు మహిళలు స్వచ్ఛగా జీవించడానికి, ఎన్నికల్లో పోటీ చేయడంతో పాటు ఉద్యోగులు పొందుతున్న ప్రసూతి సెలవులు అన్ని రకాల సౌకర్యాలు అంబేద్కర్ త్యాగ ఫలితమేనని గుర్తు చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ కోడ్ బిల్లు ను యథావిధిగా అమోదించక పోవడం, బి సి రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టక పోవడాన్ని నిరసిస్తూ, అంబేద్కర్ న్యాయ శాఖమంత్రి పదవికి సెప్టెంబర్ 27న రాజీనామా చేసి స్త్రీ దాస్య విమోచకుడిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.పథ్వీరాజ్, టి. దుర్గ బాబు, పి.శ్రీనివాస్, జి.రమేష్, శరత్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ ఆధార్ ఎంతో అవసరం

ప్రజాశక్తి - కిర్లంపూడి

మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ఉద్యమ ఆధార్ ఎంతోగానో దోహదపడుతుందని ఎపిఎం పి.విజయలక్ష్మి అన్నారు. శనివారం మండల మహిళా సమైక్య కార్యాలయంలో మహిళలకు ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను ఎపి శరకణం వేదకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు వివరించారు. మహిళలు బ్యాంకు రుణా లను తీసుకుని వివిధ వ్యాపారాలు నిర్వహించి, మహిళా ఆర్థిక సాధికారత సాధించడమే కాకుండా, మహిళా వ్యాపార వేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

ముగిసిన శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక సాంబమూర్తి నగర్‌లో వివేక వర్ధిని బాధ్యులు మానస అధ్యక్షతన 3 రోజులు పాటు నిర్వహించిన మెడిటేషన్, వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు.

In the Court of the III Additional Senior Civil Judge Court at Kakinada
E.P. No. 25/2024 in
O.S. No. 103/2020
Between:
Kasina Ravi Kumar ***...DHr/ Plaintiff***
AND
Dayam Madhava Rao ***...JDr/ Defendant***
To:
Dayam Madhava Rao, S/o. (late) Surya Rao, Flat No. F-1, Harsha Residency, Sathish Chandra Nagar, Thimmapuram, Kakinada Rural Mandal, Kakinada District.
పై నెంబరు అమలు గ్రంధములో JDr అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సేల్ నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 08-10-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై అమలు గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
N.S.R.N.CHOWDARY
Advocate, Kakinada
Cell: 9848222565

NOTICE
IN THE COURT OF THE III ADLL DISTRICT JUDGE : KAKINADA
O.S.No.217 of 2016,
E.P.No.15/2023
Between:
Koppaka Neelima,
Rep by GPA Holder
Ipperla Tirupatirao ...DHR
and
Tambathula Ravi ..JDR
To,
Tambathula Ravi, S/o. Suryanarayana, Resident of F.C.I. Colony, House No.46, valasapakala, Kakinada Rural Mandal.
Whereas the DHR filed the above Execution Petition against you for sale of Schedule property, The Hon'ble Court ordered Rule 66 notice. The above execution petition is posted to **13-10-2025** for you appearance with your defense if any **at 10.30 A.M.** On the above said date before the Hon'ble Court, failing which the execution petition will be heard and determined exparte.
Schedule Property: East Godavari district, Presently Kakinada District, Kakinada Rural Mandal, Sarpavaram Sub-registry, Vakalapudi Grama Panchayat, Vakalapudi Village, 326.66 sq.yards of site in plot no.35, in L.P.No.110-85 in S.No.205, out of Ac. 9-94 cents within the following boundaries. **East:** 60-00 feet - 40 feet Road. **West:** 60-00 feet - Plot No.34 site. **North:** 49-00 feet -plot no.32 site. **South:** 49-00 feet - 33 feet road. Within the above boundaries with all easement rights etc.
(By order of the Hon'ble Court)
P. RAJESH BABU, Advocate
Gandhinagar, Vaniplaza apartment, Kakinada, Cell: 9440473663